


## గడపగడపకులో 200 రోజులు పూర్తి అయినందుకు కేక్ కటింగ్



**దెందులూరు,మేజర్‌న్యూస్:**దెందులూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఆధ్వర్యంలో" గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం 200రోజులుపూర్తి చేసుకున్నసందర్భంగా కార్యక్రమం జరిగింది.

కోమిరేపల్లి గరుడ హోటల్ వద్ద కేక్ కటింగ్ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ళ నానితో కలసి పాల్గొన్నమేయర్ నూర్జహాన్, జడ్పీ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాద్ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

17వ వసంతం

# సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,16 అక్టోబర్ 2023





## జగన్ ప్రభుత్వానికి నూకలు చెల్లాయ్ !

### – టిడిపి నేత కాపా శ్రీనివాసరావు

**నూజివీడు,మేజర్‌న్యూస్ :** అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఫ్యాక్షన్ రాజకీయాలను అవలంబిస్తుందని నూజివీడు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రావి చర్ల గ్రామ సర్పంచ్ కాపా శ్రీనివాస రావు అన్నారు. జగన్ ప్రభుత్వానికి నూకలుచెల్లాయని జోషయం చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా నూజివీడు మండలం రావిచర్ల గ్రామంలో చేతులకు తాళ్లతో బేడీలు వేసుకుని నిరసన తెలిపారు. టిడిపిజాతీయకార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు ఆదివారంరాత్రి 7గంటలసమయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రావిచర్ల గ్రామసర్పంచ్ కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అభి వృద్ధికి సంకెళ్లు నిజాయితీకి బేడీలు అంటూ వీరునాధాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈసందర్భంగాకాపాశ్రీనివాసరావుమాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుపై అక్రమకేసు బనాయించా రని ఆరోపించారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో చంద్రబాబుకు కనీస సౌకర్యాలు ప్రభుత్వం కల్పించడం లేదని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని కాపా శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి నుండి ఈవిఎం గోడౌన్‌లో ఫస్ట్ లెవల్ చెకింగ్

- ఏర్పాట్లను జిల్లా ఎస్పీతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్
- నవంబరు 10వ తేదీ వరకు కొనసాగనున్న ఈవిఎంల పరిశీలన



**ఏలూరు,మేజర్‌న్యూస్:**జిల్లాకు వచ్చిన ఓటింగ్ యంత్రాల పనితీరును పరిశీలించేందుకు ఈనెల 16వ తేదీనుంచి 20రోజుల పాటు నిరంతరాయంగా నిర్వహించే తొలి దశ తనిఖీ (ఎఫ్ఎల్‌సి) ప్రక్రియను చేపట్టేందుకు పటిష్టమైన ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. ఆదివారం కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవిఎం గోడౌన్ లో ఈనెల 16వ తేదీ సోమవారం నుంచి చేపట్టనున్న ఈవిఎంలు, వివిప్యాట్స్ ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమం ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతితో కలిసి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ నెల 16వ తేదీనుంచి నవంబరు 10వ తేదీ వరకు ఓటింగ్ యంత్రాల పనితీరు పరిశీలించేందుకు ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమం పటిష్ట మైన బందోబస్తు ఏర్పాట్లతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఎఫ్ ఎల్ సి పరిశీలనకు డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజును పర్యవేక్షకులుగా నియమించడం జరిగిందన్నారు. ఓటింగ్ యంత్రాల పరిశీలన ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 7.00 గంటల వరకు జరుగుతుందన్నారు. ఈకార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల కమీషన్ నియమనిబంధనాలు తూచా తప్పకుండా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమాన్ని బెల్ కంపెనీ ఇంజనీర్లు, జాతీయ రాష్ట్ర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోఎఫ్ఎల్‌సి పరిశీలన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణపై ఇప్పటికే జిల్లా లోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ పరిశీలన కార్యక్రమానికి వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు గుర్తింపు కార్డుతో ఈవిఎంలు భద్రపరచిన గిడ్డంగికి పరిశీలన ప్రక్రియకు హాజరుకావలసివుంటుం దన్నారు. జిల్లాకు బ్యాలెట్ యూనిట్లు 5560, కంట్రోల్ యూనిట్లు 4340, వివిప్యాట్లు 5210, కేటాయించగా వీటికి తొలిదశ పరిశీలన జరుగుతుందన్నారు. జిల్లాలోని రెవిన్యూ, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో పాటు ఎంపిడిఓ కార్యాలయ సిబ్బందికి కూడా విధులు కేటాయించినట్లు వెల్లడించారు. ఈవిఎం గోడౌన్‌లోకి ఎవ్వరూ కూడా మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, ఇయర్ ప్యాడ్స్ వంటివి అనుమతించబడవని స్పష్టంచేశారు. జిల్లా కలెక్టర్‌తోపాటు డిఆర్ఓ యం. వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, డిఎస్పీ కృష్ణంరాజు, కలెక్టరేట్ పరిపాలనాధికారి బి. రమాదేవి, డిఐఓ నాగేశ్వర రావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్నదొర, తదితరులు ఉన్నారు.

## జనసేనతో సమన్వయ కమిటీలో సభ్యులుగా మాజీ మంత్రి 'పితాని'



**ఏలూరు,సూర్యబ్యూరో** :తెలుగుదేశంపార్టీఅధినేత, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆదివారం రాష్ట్రస్థాయిలో తెలుగు దేశం జనసేన పార్టీల మధ్య భవిష్యత్ కార్యాచరణ కోసం సమన్వయ కమిటీ ఏర్పడింది. జనసేన పార్టీతో సమన్వయం చేసుకొని కార్యక్రమాల రూపకల్పన కోసం, ఎన్నికల్లో పొత్తుల అంశం,ఏఏ సీట్లలో ఎవరు పోటీ చేయాలనే విషయాలపై నసమన్వయం చేసుకునేందుకు తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీని ఏర్పాటుచేసింది. అందులో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుతో పాటుమొత్తంఐదుగురు సభ్యులను నియమిం చారు. రాజమండ్రి సెంట్రల్‌జైల్లోఉన్న చంద్రబాబు నాయుడు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో చర్చించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమా చారం. ఆయన ఆదేశాల మేరకు ఏర్పాటైన సమన్వయ కమిటీలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు అయినపితాని సత్యనారాయణకు చోటు దక్కింది. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా పలుచోట్ల జరిగిన నిరసన కార్యక్రమాల్లో పితాని చురుగ్గా పాల్గొంటున్నారు. కాగా శెట్టిబలిజ బీసీ సామాజిక వర్గానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, రాజకీయ ధీశాలి అయిన పితానికి సమన్వయ కమిటీలో స్థానం లభించడంపట్ల ఆ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌తో సన్నిహిత సంబంధాలు కలిగిన నేత, మృధు స్వభావి, రాజకీయ పరిజ్ఞానం మెండుగా కలిగినపితానికికీలకమైన ఎన్నికలతరుణంలో జనసేనతో కలిసి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించే సమన్వయ కమిటీలో స్థానం లభించడం పట్ల ఆపార్టీ నేతల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.



## నారా భువనేశ్వరితో తిమ్మాపురం తెలుగుదేశం నేతల భేటీ

**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని తిమ్మాపురం గ్రామ నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు ఆదివారం ఉదయం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయించి రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న చంద్రబాబు నాయుడు ఆయుఆరోగ్యం తో మచ్చలేని నాయకుడిగా తిరిగిరావాలని చిన్న వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో చంద్రబాబు నాయుడు వెంటనే విడుదల అవ్వాలని పూజలు నిర్వహించి రాజమండ్రిలో చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి, నందమూరి రామకృష్ణ,కలసి శ్రీ స్వామి వారి ప్రసాదాలు అందజేసి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తూంపాటి పద్మవరప్రసాద్, షేక్ బాషా, పావులూరి మధుసూదనరావు, పొనుకుమాటి శ్రీ సంధ్య, కొత్తపల్లి సుబ్బారావు, వాసిరెడ్డి సునీల్, ఆచంట నాని,ఆచంట సుధీర్, పార్టీ మహిళా మణులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్షేత్ర దేవతగా విరాజిల్లుతున కుంకుళ్ళమ్మ



**ద్వారకతిరుమల, మేజర్‌న్యూస్:** అమ్మవారి ఆలయం దసరా ఉత్సవాలకు ముస్తాబవు తుంది ఈనెల 15 నుంచి వచ్చే నెల 23 వరకు జరగనున్న నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని దేవస్థానం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాతుంది ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు ప్రతిరోజు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారని ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు తెలిపారు. ఈ నెల 15న బాలా త్రిపుర సుందరి దేవిగా 16న గాయత్రీదేవిగా 17న అన్నపూర్ణాదేవిగా 18న లలితా త్రిపుర సుందరీ దేవిగా 19న మహాలక్ష్మిగా 20న సరస్వతి దేవిగా 21న దుర్గాదేవిగా 22న మహిషాసుర మర్ధినిగా 23నరాజ రాజేశ్వరీ దేవిగా భక్తులకు అమ్మవారి దర్శనం ఇస్తారని ఆలయ ప్రధాన పూజారి పుసులూరి భైరవ స్వామి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలోఅమ్మవారినిదర్శించుకుని తీర్థప్రసాదా లు స్వీకరించాలని వారు కోరారు.

## అమ్మ దయతో ప్రతి ఇంట సిరుల పంట

### శ్రీశ్రీశ్రీ బలుసులమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన డిప్యూటీ సీఎం 'కొట్టు' దంపతులు



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** అమ్మ దయతో ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖశాంతులతో తులతూగుతూ ప్రతిఇంట సిరులపంట పండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ ఆకాంక్షించారు. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పుర ప్రజల ఇలవేల్పు, గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ బలుసులమ్మ అమ్మ వారి ఆలయంలో దేవి నవరాత్రుల మహెూత్సవాలను ఆదివారం డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, సౌదిని కుమారి దంపతులు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న మంత్రి కొట్టు దంపతులకు దేవస్థానం చైర్మన్ కొట్టు రామాంజనేయులు (అంజిబాబు), ఉత్సవ కమిటీ సభ్యులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కే.విజయరాజు, ఆలయ కార్యనిర్వహణాధికారి ఏ.రవిశంకర్, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దసరా మహెూత్సవాలు ప్రారంభం సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ బలుసులమ్మ అమ్మ వారికి మంత్రి కొట్టు దంపతులు పట్టు వస్త్రాలు, పసుపు కుంకుమ, గాజులు, పూలు ఫలహారాలు సమర్పించారు. అమ్మవారికి సమర్పించే పట్టు వస్త్రాలను వెండి పళ్లెంలో పెట్టుకుని మంత్రి కొట్టు శిరస్సున ధరించి ఆలయ సమీపం నుంచి కాలినడకన గుడికి చేరుకుని అమ్మవారికి సమర్పించి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అనంతరం దేవీ నవరాత్రుల మహెూత్సవాలను ప్రారంభిస్తూ వేద పండితులు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి కొట్టు దంపతులతో పాటు వారి కుమారుడు కొట్టు విశాల్ కూడా పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు అనంతరం డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. అందరిని అన్ని రకాలగా కాపాడాలని తల్లిని కోరుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రకృతి కరుణించి సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి అంతా సుభిక్షం కావాలని వేడుకున్నాను అన్నారు. రాష్ట్రమంతా సుఖసంతోషాలతో ఉండాలంటే వైయస్ జగన్మోహన్‌రెడ్డిమరోసారి ముఖ్యమంత్రిగా కొనసాగాలని, వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి విజయం సాధించి జగన్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచేలా దీవించాలని అమ్మవారిని ప్రార్థించానన్నారు. రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, చేతివృత్తిదారులు, కార్మికులు ప్రతి ఒక్కరూ వారి వారి రంగాల్లో రాణించాలని కోరుకున్నాను అన్నారు. తాడేపల్లిగూడెం పట్టణం పరిసర ప్రాంతాలు మరింతఅభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నారు. అమ్మవారి ఆలయాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దామని, అమ్మవారిని వెండి కవచంతో అలంకరించాలని తలపెట్టిన సంకల్పానికి భక్తులు సహకరించి నెరవేర్చారన్నారు. అలాగే అమ్మవారు కోరిన కోరికలు నెరవేరుస్తున్నామన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రతి ఒక్కరికి మేలు జరగాలని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ కొట్టు రామాంజనేయులు (అంజిబాబు), ఉత్సవ కమిటీ సభ్యులు కర్రి భాస్కరరావు, గుండుబోగుల నాగు, వట్టిపోలు రాము, పెదప్రోలు భాస్కర్ అప్పన రమేష్, నున్న రంగనాథ్, వెలనాటి సత్తిబాబు, గుంటుబోయిన స్వామి, గార్లపాటి వీరకుమార్, ఎర్ర రాంప్రసాద్, అడ్డాల నరసింహారావు, లలితా పారాయణ సభ్యులు, మహిళా సేవకులు పాల్గొన్నారు. పట్టణానికి చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ రమాదేవి శ్రీశ్రీశ్రీ బలుసులమ్మ అమ్మ వారికి స్వర్ణ నాసికాభరణాన్ని కానుకగా సమర్పిస్తూ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ చేతికి అందజేశారు.

## వైసీపీతోనే మహిళా సాధికారిత





### మాజీ డిప్యూటీ సీఎం ఆళ్లనాని

**ఏలూరు రూరల్,మేజర్ న్యూస్:** వైసీపీ తోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన ఆదివారం స్థానిక 6వ డివిజన్, వెంకటాపురం 1 సచివాలయం పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సుస్థిరాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. విద్య, ఉపాధి అవకాశాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని, స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతున్నామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా రుణమాఫీ చేశామని, డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ డబ్బులు ఎప్పటికప్పుడు జమ చేస్తున్నామని అన్నారు. దిశా చట్టం, దిశ యాప్ ద్వారా మహిళల భద్రతకు పెద్దపీట వేసామని అన్నారు. ఇటీవల విడుదలైన లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక ప్రకారం రాష్ట్రంలో ప్రతి వెయ్యి మంది పురుషులకు 1,030 మంది మహిళలు ఉన్నారని, స్త్రీ-పురుష లింగ నిష్పత్తిలో మన రాష్ట్రం దేశంలోనే ఆరో స్థానంలో ఉందని, మహిళల అభ్యున్నతి తమ ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ఈగణాంకాలేనిదర్శనమనిఅన్నారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వసంక్షేమ పథకాలనువివరించివారి అవసరాలను, సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.

**అడుగడునా స్వాగతం..**ఆళ్ళనానికి మాదేపల్లి కాలనీ ప్రజలు అడుగడుగునా హారతులిచ్చిఅపూర్వస్వాగతంపలికారు. దేవీ శరన్నవ రాత్రుల సందర్భంగా స్థానిక కనక దుర్గమ్మ వారి ఆలయంలో అమ్మ వారిని దర్శించుకున్నారు. రూ 1.50 కోట్ల వ్యయంతో రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాదేపల్లి ఇందిరా కాలనీ నందు రూ.1.50 కోట్ల రూపాయల వ్యయంతో బీటీ రహదారి నిర్మాణ పనులకు ఆళ్ల నాని, జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, మేయర్ షేక్ నూర్జహాన్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, కార్పొరేటర్ సుంకర చంద్ర శేఖర్, మేయర్ షేక్ నూర్జహాన్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఎమ్ ఆర్ పెదబాబు, మార్కెట్ యార్డు చైర్మన్ నెరుసు చిరంజీవులు, ఏఎంసి వైస్ చైర్మన్ కంచన రామకృష్ణ, డిప్యూటీ మేయర్ లు ఎన్ సుదీర్ బాబు, గుడిదేసి శ్రీనివాస రావు, వైసీపీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, మంచెం మైబాబు,నగర కమిషనర్ వెంకటకృష్ణ, తహసిల్దార్ సోమశేఖర రావు, పలువురు కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పుష్పాలంకరణ



**కైకలూరు,మేజర్ న్యూస్** :కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానము నందు ఈరోజే ప్రారంభమైన శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవములు అత్యంత వైభవముగా జరుగుచున్నవి. శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవములు సందర్భంగా ఈరోజు శ్రీ అమ్మవార్లకు నూతన వస్త్ర అలంకరణ, పుష్పాలంకరణ, శ్రీ చక్రార్చన, లలిత సహస్ర నామ కుంకుమ పూజ మొదలగు విశేష పూజలు ఆలయ ఉప ప్రధాన అర్చకులు శ్రీ పేటేటి పరమేశ్వర శర్మ అద్వర్యంలో ఇతర అర్చకులు పెటేటి నాగేశ్వరరావు, ఐలూరి వెంకటరామయ్య మరియు చండీ పారాయణదారు తుమ్మలూరి శ్రీధర శాస్త్రి పురోహితులచే జరిపించినారు. ఈ పూజా కార్యక్రమములలో భుజబల పట్నానికి చెందిన ముదునూరి రామలింగరాజు, శ్రీమతి రామసీత ఆలయ అర్చక స్వాముల వారు శేషవస్త్రములతో సత్కరించి అనంతరం తీర్థ ప్రసాదములు అందచేసినారు. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదములు వితరణ చేసినారని, ఈరోజు ఆదివారం అగుట వలన భక్తులు, భవానీలు, అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ అమ్మవార్లను దర్శించుకుని తమ తమ మ్రొక్కుబడులను చెల్లించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఉడిముడి సుబ్బరాజు, శ్రీమతి నేపాల వీరకుమారి, పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వి. గోపాలరావు తెలిపారు

## దున్నపోతుకు వినతి పత్రం అందజేసి నిరసన తెలిపిన తెలుగు తమ్ముళ్ళు



**ముసునూరు, మేజర్ న్యూస్:** ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని తెలుగు తమ్ముళ్ళు దున్నపోతుకు వినతి పత్రం ఇచ్చి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రెటరీ గద్దె రఘు బాబు మాట్లాడుతూ రాజమండ్రి సెంట్రల్ జైల్లో కనీస వసతులు కూడా కల్పించకుండా నారా చంద్రబాబు నాయుడు ను కావాలని ఆయన ఆరోగ్యాన్ని దెబ్బ తీసేటట్లు ఈ ప్రభుత్వం ప్రయత్ని స్తుందని అన్నారు. అంతే కాకుండా ఈ ప్రభుత్వానికి ఎన్ని వినతులు ఇచ్చిన దున్నపోతుపై వాన పడినట్టుగా భావిస్తుందని అందుకే ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని దున్నపోతుకు వినతి పత్రం ఇచ్చి మా నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.



## ఇయ్యపు రామలింగేశ్వరరావు ఇకలేరు

**పాలకొల్లు, మేజర్ న్యూస్:** శ్రీ లలిత కళాంజలి నాటక అకాడమీ అధ్యక్షులు ఇయ్యపు రామలింగేశ్వర రావు అనారోగ్యం తో హైదరాబాద్ లో ఆదివారం మృతి చెందారని వారి స్నేహితులు తెలిపారు. సుదీర్ఘకాలం న్యాయ వ్యవస్థలో పని చేశారు. ప్రముఖ దర్శకులు కోడి రామకృష్ణ స్నేహితులు రామలింగేశ్వర రావు, పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పాలకొల్లు శాసనసభ్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు, వైఎస్ఆర్సిపి పాలకొల్లు నియోజకవర్గం గుడాల శ్రీహరి గోపాలరావు, పలువురు పట్టణ కళాకారులు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## బాలా త్రిపుర సుందరిగా శ్రీ విశ్వదుర్గేశ్వరీ మాత

**తాడేపల్లిగూడెం మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం 17వ వార్డు విశ్వ దుర్గేశ్వరి పేటలో గల అమ్మవారిని బాలా త్రిపుర సుందరి అమ్మవారిగా అలంకరించారు. కత్తి మధు రెడ్డి సత్యకుమారి దంపతులు, బేతి రెడ్డి ఉదయ్ భాస్కర్ రెడ్డి శ్రీదేవి దంపతులు విశేష పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెన్నాడ జన సత్యనారాయణ శుభవాని దంపతులచే నవగ్రహ మండపారాధన కలశ స్థాపనతో శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు ప్రారంభమయ్యాయి. బద్దిరాజు పరదేశి శర్మ బ్రహ్మత్వంలో వచ్చిన యావన్మంది భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఉదయం కలశ స్థాపన మహన్యాస పూర్వక అభిషేకం కుంకుమ పూజ శ్రీ సూక్త పారాయణము నిర్వహించారు సుమారు 400 మంది మహిళలతో ఉదయం 8 గంటల నుండి 11:30 గంటల వరకు లక్ష



కుంకుమార్చనలు నిర్వహించారు సాయంత్రం మహాగణపతి హెూమం లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. అనంతరం ఆలమండ రామాచారి సత్యవతి దంపతులచే పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. విశ్వదుర్గేశ్వరి కమిటీ అధ్యక్షులు గొర్రెల శ్రీధర్ మాట్లాడుతూ గడిచిన 30 సంవత్సరాలుగా అమ్మవారిపూజలు నిర్వహిస్తున్నా మని రోజు రోజుకి అమ్మవారి సేవ చేసుకునే వారి సంఖ్య పెరుగుతూ వస్తుందని అమ్మవారికి 21 రోజులు 21 ప్రదక్షణ చేసుకుంటే శుభం కలుగుతుం దనేటువంటి నమ్మకంతో పూజలు నిర్వహిస్తు న్నారంటూ తెలియజేశారు. 17 18 వార్డులకు సంబంధించిన సుమారు 40 మంది భవానీలు మాలదారులై నిత్యం అమ్మవారికి సేవలందిసు న్నారని అమ్మ మహిమ వల్ల ఆలయం అభివృద్ధి చెందుతుందని గొర్రెల సునీత తెలియజేశారు

## ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవ కార్యక్రమం చేపట్టిన అధికారులు



ముసునూరు,మేజర్న్యూస్: ముసునూరు మండలంలోని గ్రామాలలో ఆదివారం ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఎంపిడిఓ జి రాణి అధ్యక్షతన ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ మాట్లాడుతూ చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల కలుగు ప్రయోజనాలు గురించి, కార్యక్రమ విశిష్టతను వివరించారు. చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పలు రకాల అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. చేతులు శుభ్రంగా కడుగుకొనుటవల్ల ఎలాంటి అనారోగ్యాలు రావని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి సత్యనారాయణ, ఆర్.డబ్ల్యూ.ఎస్ఏఈసత్యప్రసాద్,సిబ్బంది పాల్గొన్నారు.

## క్షీర రామ దేవస్థానం నందు శరన్నవరాత్రి మహెూత్సవాలు

### శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణ



**పాలకొల్లు,మేజర్న్యూస్:** పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామిదేవస్థానంనందుశరన్నవరాత్రి మహెూత్స వాలను అక్టోబర్ 15వ తేదీ నుండి 23 వరకు అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కోరారు శ్రీనివాస్ తెలిపారు. మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకరణ,మహెూత్స వాలు ప్రారంభోత్సవంకి డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల తాతాజీ, గుడాల సాయి చేతుల మీదుగా ప్రారంభం చేశారు. అమ్మవారు రోజుకో రూపంలో భక్తుల దర్శనార్థం ఏర్పాట్లు పూర్తయ్యాయని ప్రత్యేక అభిషేకాలు పూజలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఏళ్ల సూర్య నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ దేవస్థానం చైర్మన్లు భక్తులు పాల్గొన్నారు

### 19న తాడిపత్రిలో పండ్ల తోటల రైతుల రాష్ట్ర సదస్సు



**ఏలూరు,మేజర్న్యూస్:** ఈనెల 19న అనంతపురం జిల్లా తాడి పత్రిలో జరుగు తున్న పండ్ల తోటల రైతుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్విజ్ఞప్తిచేశారు.ఆదివారం స్థానిక అన్నే భవనంలోఅయన మాట్లాడుతూ రాష్ట్రంలో 30 లక్షలు ఎకరాల్లో మామిడి, అరటి, బత్తాయి, నిమ్మ, బొప్పాయి, జామ, సపోటా, డ్రాగన్, ఖర్జూర, కర్బూజా, దానిమ్మ, పుచ్చకాయ వంటి అనేక రకాల పండ్ల తోటలను రైతులు సాగు చేస్తున్నారని చెప్పారు.చీడపీడలు, ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ ప్రతికూల పరిస్థితులు కారణంగా అంతు చిక్కని వైరస్ లతో పండ్ల తోటల తీవ్రంగా దెబ్బతిని రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండ్ల తోటల రైతులకు పంటల బీమా పథకం అమలు కావడం లేదన్నారు. మరోవైపు మార్కెట్ సౌకర్యం లేక గిట్టుబాటు ధరలు రాక నిల్వ చేసుకునే అవకాశం లేక పండిన పంటలు దెబ్బతిని నష్టపోవాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

### మధ్యాహ్నపు వారి గూడెం హౌసింగ్ కాలనీకి విద్యుత్ సరఫరా


**ఏలూరు,మేజర్న్యూస్:** జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో టీ.నర్సాపురం మండలం మధ్యాహ్నపువారి గూడెం(బొర్రంపాలెం) జగనన్న హౌసింగ్ లే అవుట్లో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి ఆదివారం విద్యుత్ సౌకర్యం కల్పించే పనులు పూర్తి చేశారు. విద్యుత్ సరఫరా చేసినట్లు ఏపిఈపిడిసియల్ ఎస్ఐ సాల్మన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

### ఈదులగూడెంలో న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం



**ఆగిరిపల్లి,మేజర్న్యూస్ :**నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ నిరసిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం మండల పరిధి ఈదులగూడెం గ్రామం ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉమ్మడి కృష్ణ జిల్లా మాజీ తెలుగు రైతు అధ్యక్షులు చిట్నేని శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం న్యాయానికి సంకెళ్ళ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్టినేని మాట్లాడుతూ న్యాయానికి ఈ విధంగా సంకెళ్లు విధించడం భావ్యం కాదని, నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యం చాలా ఇబ్బందికరంగా ఉందని, 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా,ప్రతిపక్ష నేతగా ఉన్నటువంటి ఆయనకు ప్రభుత్వం వెంటనే మెరుగైన వైద్యం అందించాలని, ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈదులగూడెం గ్రామ సర్పంచ్ చిట్నేని శేషగిరి రావు, మాజీ బ్యాంక్ అధ్యక్షులు శ్రీనివాసరావు, స్థానిక ఎంపీటీసీ సభ్యులుతెలుగుదేశంపార్టీనాయకులు,కార్యకర్తలు మరియు తెదేపాశ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

### విశాఖలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ముదునూరి



**నర్సాపురం, మేజర్ న్యూస్ :**విశాఖపట్నం నార్త్ నియోజకవర్గంలో ఆదివారం జరిగిన స్నిపర్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొన్నారు. ఆయనతోపాటుగా మాజీ పార్లమెంట్ సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, విశాఖపట్నం నార్త్ ఇంచార్జ్ కె.కె.రాజు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**పాలకొల్లు ,మేజర్న్యూస్:** జివిఎస్వి ఆర్యం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల యందు మిస్సైల్ మేన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినాము.. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ మౌని కావలి మాట్లాడుతూ పట్టుదల. క్రమశిక్షణ .నిజాయితీ మంచి లక్షణాలు కలబోసుకున్న వ్యక్తి అబ్దుల్ కలాం అని. రాజకీయాలతో సంబంధం లేకుండా దేశ రాష్ట్రపతిగా ఎన్నికైన ఏకైక వ్యక్తి అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవానీ ప్రసాద్. జె సి ఐ రైజింగ్ క్లబ్ సభ్యులు రేపాక. మీనా మణిదీప్తి. కారుమూరి సబిత.. మినీ యూత్ సభ్యులు వీ వర్స్ కాలనీ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు,చాక్లెట్లు పంచారు.

## శాఖా గ్రంథాలయంలో శిక్షణా తరగతులు ప్రారంభం



**నరసాపురం,మేజర్న్యూస్ :** ప్రథమ శ్రేణిశాఖగ్రంథాలయం నందు దసరా సెలవులు సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గ్రంథాలయాలపై అవగాహన కార్యక్రమాలు ఆదివారం ప్రారంభమ య్యాయి.ఈ సందర్భంగా" పుస్తకాలను చదవడం మాకిష్టం" అనే కార్యక్రమం ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు చేత కథలు, పుస్తకాలు చదివించారు. అ నంతరం బార్క్ సీనియర్ శాస్త్రవేత్త పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్య దశలోనే పుస్తకాలను చదవడం అలవాటు చేసుకొనుట ద్వారా ఉన్నతమైన భవిష్యత్తుకు పునాదులు ఏర్పడతాయని జ్ఞాన పూర్ణులవుతారని, అబ్దుల్ కలాం లాంటి శాస్త్రవేత్తలు మేధావులు అవుతారని అన్నారు. శాస్త్రం పరిశోధనలు గురించి కథల రూపంలో వారికి వివరించారు.జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ ,వేమన పద్యాలు సుమతీ శతకాలు , సాఫ్ట్ లైన్ కంప్యూటర్స్ సుధీర్ మోహన్ "అబుబెన్ ఆడమ్" కథలు పిల్లలకు వివరించారు . డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొప్పర్తి విజయ్ కుమార్, జీవన్ కుమార్, సూర్యనారాయణ, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమాలు ఈనెల 24వ తారీఖు వరకు జరుగు తాయని పిల్లలందరూ పాల్గొనవలసిందిగా గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కె.జే.ఎస్.ఎల్ కుమారి తెలిపారు.

## బాలా త్రిపుర సుందరి విశేష అలంకారంగా వాసవి మాత

### – ఘనంగా ప్రారంభమైన 56వ శ్రీ వాసవి దేవి శరన్నవరాత్ర మహెూత్సవాలు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లోని వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో వాసవి మాత విశేష అలంకారంగా బాలా త్రిపురసుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవమూర్తి అలంకారంలో శ్రీ ఆదిలక్ష్మిగా దర్శనమిచ్చారు. ముందుగా శ్రీ చెక్కా రమణమూర్తి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వీరితో కొర్లేపర సత్యనారాయణ దంపతులు, తాతయ్య పండు దంపతులు, శశి పదం కుమార్ గుప్త దంపతులు, మండవల్లి చెన్నా నాగేంద్రరావు దంపతులు, మొదలైన 12 మంది దంపతులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ఉదయం ఏడు గంటలకు చెక్క వెంకట రమా రమణమూర్తి, రాధా దంపతులు వేద గోషల మధ్య ఆర్యవైశ్య సంఘ సభ్యులతో సౌభాయాత్ర వారి ఇంటి నుండి ఆలయం వరకు తదనంతరం ఆలయ ప్రత్యక్షణా గణపతి పూజ పుణ్యహవాసన, రుత్విక్ వరుణ అఖండ దీపారాధనతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సాయంత్రం నాలుగు గంటల నుండి అగ్ని మదనము, యాగశాల ప్రవేశము,రుద్రఅష్టోత్తర శతకమలహెూము, మరియు చిత్త స్వాతి విశాఖ నక్షత్ర హెూమములు నీరాజన మంత్ర పుష్పం, చతుర్వేద స్వస్తి, దర్బారు సేవా కార్యక్ర మాలతో మాన్యశ్రీ శ్రీరామం గారి పర్యవేక్షణలో 20 మంది వేద పురోహితుల మధ్య పూజా క్రతువు నిర్వహిం చడం జరిగింది.

ఈ కార్యక్ర మాన్ని గౌరవ అధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు ఉత్సవ కమిటీ అధ్యక్షులు వబిలి శెట్టి నటరాజు, వివిధ కమిటీల సభ్యులు సహకారంతో భక్తులకు అన్ని విధాలా తీర్థప్రసాదాలు అందించబడ్డాయి

## కనుల పండుగ దేవీ నవరాత్రులు





నూజివీడు, మేజర్ న్యూస్: చారిత్రక ప్రాధాన్యత కలిగిన నూజివీడులో దేవి నవరాత్రులు కనుల పండుగగా ప్రారంభమయ్యాయి.ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలో 67వ దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీ కోట మహిషాసుర మద్దిని అమ్మవారు నేడు మొదటి రోజు శ్రీ బాల త్రిపుర సుందరి దేవిగా దర్శనమిస్తున్న తరుణంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం.

రామకోటయ్య అమ్మవారికి పట్టు వస్త్రాలు,పళ్ళు,పూలు,గాజులు అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తొలుత డాక్టర్ చిన్నం రామకోటయ్యను వేద పండితులు మేళతాళాలతో స్వాగతం పలికారు.పూజలు అనంతరం ప్రత్యేక ఆశీర్వచనం ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే రామకోటయ్య మాట్లాడుతూ శ్రీ కోట మహిషాసుర మర్దిని అమ్మవారు ఎంతో గొప్ప అమ్మవారిని ఆమె వద్ద భక్తులు ఏ కోరిక కోరినా నెరవేరుస్తుందని తను చదువుకునే నాటునుండి ఈ అమ్మవారు అంటే ఎంతో అభిమానం అని ప్రతి యేట అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా శ్రీ కామాక్షి దేవాలయం, శ్రీ సరస్వతి దేవాలయం, ఎంప్లాయిస్ కాలనీలోని శ్రీ గంగానమ్మ దేవాలయాల్లో దేవి నవరాత్రులు ప్రారంభమయ్యాయి.


## బడేటి చంటి ఆధ్వర్యంలో 'న్యాయానికి సంకెళ్లు'





**ఏలూరు, మేజర్ న్యూస్:**తెలుగు దేశం పార్టీ అధినేత, మాజీముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా పార్టీ పిలుపుమేరకు ఇచ్చిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం జరిగింది. ఏలూరు నియోజక వర్గ ఇన్చార్జి బడేటి వెంకట్రామయ్య ( చంటి) సారధ్యంలోచంద్రబాబు ను వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిందని నినాదాలు ఇస్తూ, చేతులకు సంకెళ్లు, తాళ్ళు కట్టుకుని పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో నిరసన తెలిపారు. రాత్రి 7 గంటలకు జరిగిన ఈకార్యక్ర మంలో బడేటి చంటితో పాటు పార్టీ నాయకులు దాసరి ఆంజనేయులు, పూజారి నిరంజన్,జాలా బాలాజీ, రాజ్యలక్ష్మి నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీలోకి చేరికలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక 6వ డివిజన్ కార్పోరేటర్ సుంకర చంద్ర శేఖర్, వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు నిడికొండ నరేంద్ర బాబు, అబ్బూరి అనిల్ ఆధ్వర్యంలో మాదేపల్లి రోడ్డు, పోలేరమ్మ ఆలయం పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 50 మంది ఇతర పార్టీల నుంచి వైసీపీ లోకి చేరారు. మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ళ నాని వారందరికీ కండువాలు వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు వారు తెలిపారు.

### ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్టు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు 1టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్ రాజశేఖర్ ఆద్వ ర్యములో ఏలూరు రూరల్ ఎస్ఐ రాజరెడ్డికి రాబడిన సమాచారంపై ఆదివారం రాత్రి పేకాట రాయుళ్లపైదాడి చేశారు. ఏలూరు రూరల్ ఎస్ఐ వారి సిబ్బందితో కలిసి ఏలూరు ద్వారకా నగర్ 8 రోడ్లో అజీజ్ అనే వ్యక్తి ఇంటిలో జరుగుతున్న పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి 7 గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నారు.వారి వద్ద నుండి రూ.24 వేలు స్వాధీనం చేసుకుని ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేస్తున్నట్లుగా ఎస్ఐ తెలిపారు.

### 17న అనంతపురంలో ఉపాధి హామీ పనులపై రాష్ట్ర సదస్సు



**ఏలూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఏర్పడిన కరువు పరిస్థితుల దృష్ట్యా తక్షణమే ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన అనంత పురంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే యం యు) ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వర్ రావు తెలిపారు. ఆదివారం తనను కలిసిన విలేకరుల తో మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులను పేదలను రైతులను ఆదుకోవాలని కోరుతూ ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సదస్సుకు పార్లమెంట్ సిపిఐ ఫ్లోర్ లీడర్ బినయ్ విశ్వం ముఖ్యఅతిదిగా పాల్గొంటున్నారని వెంకటేశ్వరరావు తెలిపారు. సదస్సులో ఉపన్యాసకులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు తదితర నాయకులు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు.

సూర్య
పశ్చిమ గోదావరి
సోమవారం,
16 అక్టోబర్ 2023


## ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలి



**పాలకోడేరు, మేజర్ న్యూస్:**మనం నిత్య జీవితంలో కొన్ని ఆరోగ్య సూత్రాలు పాటిస్తే అనారోగ్యాలకు దూరంగా వుండవచ్చని డిస్ట్రిక్ట్ పంచాయతీ రిసోర్స్ కో ఆర్డినేటర్ ఎడ్వర్డ్ తెలిపారు.ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా ఆదివారంనాడు గొరగనమూడి గ్రామ సచివాలయంలో జరిగిన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

మల మూత్ర విసర్జన చేసినప్పుడు చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు.అలాగే మనం భోజనం, అల్పాహారం చేయటానికి ముందు కూడా చేతులను పరిశుభ్రం గా కడుక్కోవాలి అని వివరించారు ఈ కార్యక్రమంలో ఈ వో పి ఆర్ డి కాకర్లమూడి నాగేంద్రకుమార్ కార్యదర్శి ఏ పోలయ్య సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ సత్యనారాయణ డ్వాక్రా యానిమేటర్లు ఎస్ హెచ్ జి సంఘసభ్యులు సచివాలయం ఏ ఎన్ ఎమ్ వెదకుమారి ఆషా వర్కర్లు పాల్గొన్నారు.

## చర్చనీయాంశంగా వైసీపీ కొత్త కన్వీనర్ల నియామకం?

**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** పాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కన్వీనర్ల విషయంలో పాత కమిటీని రద్దుచేసి, కొత్త కన్వీనర్ల నియామకం చేపట్టినట్లు వార్తలు వచ్చాయి.అయితే ఈ విషయంలో పాత కమిటీ ప్రస్తుతం కొనసాగుతోంది. కొత్త కమిటీలు ఎలమంచిలి మండలం కన్వీనర్‌గా తిరిగి పొత్తూరి బుచ్చి రాజును నియమించారు. పాలకొల్లు మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకర్ను నియమించినట్లు ప్రకటించారు. పోడూరు మండలం కన్వీనర్ గా బీసీ సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తిని నియమించారు.

అయితే పాత కన్వీనర్ గణపతిరాజును తిరిగి నియమించాలని, పాలకొల్లు వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి వద్ద ఒత్తిడి వస్తున్నట్లు తెలిసింది. అలాగే వైసిపి పట్టణ అధ్యక్షులు సందక సత్తిబాబు ఉండగా కొత్త అధ్యక్షులుగా అడబాల వెంకటరమణను నియమించడం జరిగింది, ఇప్పటివరకు ఈ విషయంపై క్లారిటీ లేకపోవడంతోవైసీపీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# మన చేతిలో మన ఆరోగ్యం

– ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేసిన జిల్లా ప్రజలు





**దెందులూరు, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ప్రపంచ చేతులు పరిశుభ్రత దినోత్సవ వేడుకలు అన్ని గ్రామ పంచాయతీలలో ఘనంగా జరిగాయి. మన ఆరోగ్యం మన చేతులలో అనే నినాదంతో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ర్యాలీలు, మానవహారాలు చేసి ప్రజా భాగస్వామ్యంతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని సందేశాన్ని బలంగా వినిపించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయం సిబ్బంది వివిధ నినాదాల ద్వారా జగనన్న స్వచ్ సంకల్ప లక్ష్యాన్ని ప్రజలకు చేరువ చేసారు. సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలు మేరకు జిల్లాలో 547 గ్రామ పంచాయతీలలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే కార్యక్రమాలు జరిగాయాన్నారు. దీని ప్రధాన ఉద్దేశ్యం ప్రజల జీవన శైలిలో మార్పులు తెచ్చి ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించాడమేనని అన్నారు.

దెందులూరు మండలం, గోపన్నపాలెం గ్రామ పంచాయతీలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే వేడుకలు కార్యక్రమాన్ని సర్పంచ్ కె. నాగమల్లేశ్వరి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసన సభ్యులు కొఠారి అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయిలు ఖర్చు చేస్తుందని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యం పేదరికంతో ఏ వ్యక్తి వైద్యం అందక మరణించ కూడదని అందుకే జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కె.వి.యస్.ఆర్ రవికుమార్ మాట్లాడుతూ భోజనానికి ముందు తర్వాత చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని సూచించారు.

డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతులలో ఉందని చేతుల శుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం పరిశుభ్రంగా చేతులు ఎలా కడుక్కోవాలో శిక్షణ ఇచ్చారు, ర్యాలీగా వెళ్లి గోపన్నపాలెం నాలుగు కూడళ్ళలో మానవహారంగా ఏర్పడి పరిసరాలు పరిశుభ్రతపై, మరగుదొడ్ల వినియోగంపై పలు నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ యన్. లీల నవకాంతం, ఎంపీటీసీలు అంజలి ప్రసాద్, ప్రభుదాస్, ఉపాధ్యక్షులు జితేంద్ర, ఎంపీడీఓ లక్ష్మీ, వైస్సార్ మండల పార్టీ అధ్యక్షులు వీరంకి సత్యనారాయణ, విస్తరణ అధికారి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాలల గ్రంథాలయంలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి



**ఏలూరు,మేజర్ న్యూస్:** బాలల గ్రంథాలయం, ఏలూరు నందు విద్యార్థులు దసరా సెలవులు వినియోగించుకునే విధంగా గ్రంథాలయం, పుస్తక పఠనం అలవాటు చేయుటకు ఈనెల 15 నుండి 22వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించ నున్నారు. ఆది వారం మిస్సైల్ మాన్ అఫ్ ఇండియా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమం గ్రంథాలయంలో నిర్వహించారు. మారుమూల పల్లెటూరులో పుట్టి దేశం గర్వించదగిన శాస్త్రవేత్తగా, భారత రాష్ట్రపతిగా వారి జీవిత ప్రయాణం నేటి యువతకు ఎంతో ఆదర్శం అని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చెన్న వెంకట రామయ్య తెలిపారు. ఈ దసరా సెలవు కాల గ్రంథాలయంలో గల వివిధ పుస్తకాలతో తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రంథాలయ నిర్వాహకరాలు ఎం. శోభ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నీతి కథలు చెప్పుట ఎం. కీర్తి, పవన్ కుమార్ చే డ్రాయింగ్ క్లాస్లు జరిగాయి.

## బొలిశెట్టిని పరామర్శించిన నాయకర్



**నర్సాపురం, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ మాతృమూర్తి స్వర్గస్తులైన కారణంగా సత్యనారాయణ ను వారి నివాసంలో నరసాపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ కలిసి పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఆదివారం ఆయన విశాఖపట్నం చేరుకుని సత్యనారాయణ మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం విగ్రహానికి నివాళులు



**కైకలూరు,మేజర్‌న్యూస్:** భారత పితామహుడు మానవతావాది మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఈరోజు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ జానీ ఆధ్వర్యంలో కైకలూరు గ్రామ పంచాయతీ లో గల అబ్దుల్ కలాం విగ్రహానికి మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు శ్రీనివాస్ మాట్లాడుతూ, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, దేశంలోని ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శ ప్రాయంగా నిలిచారు. ఆయనచివరి శ్వాస వరుకు దేశం కోసం ఎనలేని సేవలను అందించారు. అలాంటి మహూన్నతమైన వ్యక్తిత్వం ఉన్న అబ్దుల్ కలాంని, స్మరించు కోవడం మనందరి బాధ్యత అని కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పి త్రినాధ్ రాజు, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పి జె ఎస్ మాల్యాద్రి, రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వహక కార్యదర్శి పూల రాజీ, తెలుగు దేశం పార్టీ నాయకులు బి.కె.ఎం నాని, వీర బత్తిన సుధా, పడమట వాసు పాల్గొన్నారు

## రెడ్ క్రాస్‌కు రూ. 50 వేల విరాళం



**ఏలూరు, మేజర్ న్యూస్:** ఏలూరు వైభవ్ జువెలరీస్ అధినేత గ్రంధి అమరేంద్ర రెడ్ క్రాస్ సొసైటీకి విరాళంగా 50 వేల రూపాయల చెక్కును జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డికి ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా గ్రంధి అమరేంద్ర మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ చేసే సేవా కార్యక్రమాలు తమ వంతుగా ఈ విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు. చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ పారిశ్రామిక వ్యాపారవేత్తలు ఎవరైనా రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్‌కి అవసరమైన పరికరాలను సిఎస్ఆర్ ఫండ్ క్రింద సమకూర్చవలసిందిగా కోరారు. రెడ్ క్రాస్ సొసైటీ విరాళం అందజేసిన గ్రంధి అమరేంద్ర, వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉషా బాలకృష్ణ, బడేటి చంటి, డాక్టర్ దొంతం శెట్టి బసవరాజు, రెడ్ క్రాస్ ట్రెజరర్ రేవూరి శివప్రసాద్, బి.పద్మజావాణి, డాక్టర్ ఆర్ఎస్ఆర్కె వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

నవ సమాజ సొసైటీ చైర్మన్ నేతల రమేష్ బాబు పిలుపు



**ఏలూరు,మేజర్ న్యూస్:**నవసమాజ్ సొసైటీ కార్యాలయంలో అఖిలభారత తపాలా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులకు జరిగిన అభినందన కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నేతల రమేష్ బాబు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ప్రజాసంఘాల నాయకులు ఉద్యోగాల సంఘాల నాయకులు కలిసికట్టుగా ప్రయాణం చేస్తూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అఖిలభారత తపాలా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘ జాతీయ కార్యవర్గానికి జాతీయ ఉపాధ్యక్షులుగా ఏలూరు కు చెందిన దాసరి నాగేంద్ర కుమార్ , జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా విశాఖపట్నానికి చెందిన అలమండ మంగరాజు , జాతీయ కార్యవర్గ సభ్యులుగా కాకినాడకు చెందిన వార వీర వెంకట సత్యనారాయణ ఏలూరుకు చెందిన గుగులోతు ఝుమ్లా నాయక్ లు ఎన్నికైన శుభ సందర్భంగా దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం జరిగింది.నవ సమాజ్ సొసైటీ చైర్మన్ నేతల రమేష్ బాబు అధ్యక్షతన అభినందన కార్యక్రమం నిర్వహించారు.ముందు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలంకరణ చేసి అనంతరం దాసరి నాగేంద్ర కుమార్ కు, అలమండ మంగరాజు కు,వార వీర వెంకట సత్యనారాయణ కు,గుగులోత్ ఝుమ్లా నాయక్ లను శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి మెమొంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐఆర్ఎస్ అధికారి చాగంటి సంజీవ్ , డిఈఈ గరికిముక్కు వెంకటేశ్వరరావు,విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘ రాష్ట్ర నాయకులు సిహెచ్ సాయిబాబు దాసరి రమేష్ మెండెం సంతోష్ కుమార్ ఈపిజర్ల మణిరాజ్ పాము రవీంద్ర మేతర అజయ్ ప్రముఖ న్యాయవాది చిక్కా భీమేశ్వరరావు దాసి వెంకటేశ్వర్లు భూపతి అప్పారావు ఎల్ఐసి రాజా బూరుగు విజయకుమార్ కొత్తల పూర్ణ మల్లికార్జున్ పోలిమెట్ల మోజెస్ ఎరికిపాటి విజయ్ చింతా మహాలక్ష్మిడు తమళం ప్రసాద్,పుల్లా ఆదాం తపాలా ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘ నాయకులు కే రాకేష్ చంద్ర పిట్ట నాగేశ్వరరావు బి పృథ్వీరాజ్ ఎన్ అశోక్ చక్రవర్తి ఎల్ సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న భార్యాభర్తలపై కేసు



**ఏలూరు, మేజర్ న్యూస్:** ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్ రాజశేఖర్ అధ్వర్యంలో ఏలూరు రూరల్ ఎస్ఐ రాజ రెడ్డికీ రాబడినసమాచారంపై అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేశారు.వారి సిబ్బందితో కలిసి పోనంగి గ్రామంలో బడ్డీ కొట్టులో లిక్కర్ అమ్ముతున్న సమాచారంపై దాడి చేసి 29 బాటిల్స్ స్వాధీనం చేసుకుని, లిక్కర్ అమ్ముతున్న పూడి పద్మ భర్త మోహన్రావు ,వయసు 37, అనే ఆమెపై ఆమెకు లిక్కర్ సరఫరా చేస్తున్న సూరిబాబు పై కేసు నమోదు చేసినట్లు గా ఏలూరు రూరల్ ఎస్ఐ తెలిపారు.

## డాక్టర్ గుడిపాటి లలితకు కేవీ సత్యనారాయణ పురస్కారం



**ఏలూరు,మేజర్‌న్యూస్:**కెవి యస్ ట్రస్ట్, ఫైన్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీమత్ మార్కండేయ వేద పాఠశాల (రామచంద్ర రావు పేట) ఏలూరులో 2023 అక్టోబర్ 15వ తారీఖు ఆదివారం డాక్టర్ గుడిపాటి లలిత శర్మని కెవి సత్యనారాయణ సంగీత ప్రతిభ పురస్కారం 2023 అవార్డుతో ప్రముఖ నాట్యాచార్యులు, కళారత్న కెవి సత్యనారాయణ సత్కరించారు.. ఈ అవార్డు కింద అవార్డు జ్ఞాపిక, 5116 నగదు, శాలువతో సత్కరించారు.విద్యావేత్త గా, సంగీత కళాకారిణిగా, సామాజిక సేవకురాలు గా, రోటరి క్లబ్, వై యమ్ హెచ్ ఏ, ఫైన్ ఆర్ట్స్ అకాడమీ మొదలగు సంస్థలలో ముఖ్య పాత్ర పోషించుతు, కళల అభివృద్ధికి ఆర్థిక, హార్థిక సహాయ సహకారము అందిచుచున్న డాక్టర్ గుడిపాటి లలిత శర్మని కెవి సత్యనారాయణ సంగీత ప్రతిభ పురస్కారం 2023 తో సత్కరించుకోవడం చాలా సంతోషముగా ఉన్నది అని కె వి యస్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ కళారత్న కె వి సత్యనారాయణ అభినందించారు

తొలుత ఫైన్ ఆర్ట్స్ అకాడమీ ప్రెసిడెంట్ పరిమి సావిత్రి, డాక్టర్ గుడిపాటి లలిత శర్మ సభకు పరిచయం చేశారు. డాక్టర్ గుడిపాటి లలిత శర్మ గారిని, వై యమ్ హెచ్ఏ, ఫైన్ఆర్ట్స్,రోటరీ సభ్యులు, కళాకారులు సత్కరించారు.

డాక్టర్ గుడిపాటి లలిత శర్మ తనకు కెవి సత్యనారాయణ సంగీత ప్రతిభ పురస్కారం 2023 తో సత్కరించినందుకు కె వి యస్ ట్రస్ట్ కి, ఫైన్ ఆర్ట్స్ అకాడమీ కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఏలూరు లోని ప్రముఖ సంగీత కళాకారులు టి.శోభ,టి.సూర్యకుమారి, ఎం.డి.ఎస్.మీనాక్షి,కె.సమన్విత, హరీష్,బి.కె.బిందు,ఎం.సరస్వతి వీక్షణ-వయొలిన్ సోలో,సి. మేఘశ్యాం క్యాషియో, పరిమి సావిత్రి వయొలిన్, గంగాభవాని వీణ,సి.కళ్యాణ్ కుమార్ మృదంగం సహకారంతో శాస్త్రీయ సంగీత కచేరీ అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో డి. హేమసుందర్,డి.వి.రమణ, వై. ఎం.హెచ్.ఏ. కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి మజ్జి కాంతారావు, ఎల్.వెంకటేశ్వరావు,వి.వి. హనుమంతరావు,పార్వతి రామచంద్రన్,బి.వి.వి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## శృంగవృక్షంలో వాసవీ మాత దసరా శరన్నవరాత్రులు ప్రారంభం...



**పాలకోడేరు మేజర్‌న్యూస్:**శృంగవృక్షం శ్రీ వాసవీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలోలో ఆదివారం నుంచి దసరా శరన్నవరాత్రులు కళ్యాణ మందిరంలో ప్రారంభమయ్యాయి.శ్రీ కూర్మాళల మధు..శ్రీమతి మాధవి దంపతుల చే కలశ స్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఆత్యం సూర్యప్రకాశరావు, సోము రామకృష్ణ, ఉపాధ్యక్షుడు పూర్ణారావు, కూర్మాల రాజా,గుప్త,సోము వెంకటేశ్వం రావు , మండ వీర్రాజు, పబ్బతి లక్ష్మి, సోమేశ్వరమ్మ, జయసుధ, శిరీష, అనసూయ,సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన రాష్ట్ర నేత మహాలక్ష్మికి పలువురి పరామర్శ



**ఏలూరు రూరల్,మేజర్ న్యూస్ :**జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి ఘంటసాల వెంకటలక్ష్మి భర్త గారైన కీ.శే."ఘంటసాల రాజేంద్ర వరప్రసాద్ మూర్తిరాజు" ఇటీవలే స్వర్గస్తులైనారు.. ఈరోజు ప్రత్తికోళ్ళలంకలోని వారి స్వగృహం వద్ద నివాళులు అర్పించి శ్రీమతి ఘంటసాల వెంకటలక్ష్మిని పరామర్శించిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు (చినబాబు),ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధి, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు,ఉంగుటూరు నియోజకవర్గ ఇంచార్జి పట్సమట్ల ధర్మరాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి చన్నమళ్ళ చంద్రశేఖర్ , మరియు హెూటల్ ఎన్ డైరెక్టర్ నారా శేషు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**ఏలూరు,మేజర్ న్యూస్:** శ్రీ కామాక్షి విశ్వబ్రాహ్మణ ధర్మసత్రం నందు శరన్నవరారత్రి మహవోత్సవాలుఘనంగాప్రారంభమయ్యాయి .హేలాపురివిశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు కామాక్షివిశ్వబ్రాహ్మణ ధర్మసత్రం చైర్మన్ గూడూరిహేమదుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పురోహితరత్న కందేపు వీరభోగ వసంతరాయ శర్మ శాస్త్రోక్తంగా కలశస్థాపన అఖండదీపారాధన తో శరన్నవరత్రి పూజాకార్యక్రమాలు ప్రారంభించారు తొలుత విశ్వకర్మపతాకాన్ని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ డవలప్ మెంట్కార్పోరేషన్ చైర్మన్ లక్కోజు రాజగోపాలాచారి ఆవిష్కరించారు ప్రారంభకార్యక్రమంలో విశ్వబ్రాహ్మణఉద్యోగ వ్యాపారస్తుల సంక్షేమసంఘ అధ్యక్షులు అప్పలభక్తులశివకేశవరావు ఉపాధ్యక్షులు లక్కోజు వెంకటేశ్వరరావు(కొండా) కార్పెంటర్స్ అసోసియేషన్ రాష్ట్రనాయకులు వేములదుర్గాప్రసాద్ స్థానిక కార్పెంటర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కర్రిసత్యన్నారాయణ శ్రీవిశ్వబ్రాహ్మణసంఘ కార్యదర్శి మానపల్లి నాగేశ్వరరావు కార్పెంటర్స్ అసోసియేషన్ కార్యదర్శి కొత్తలశివకుమార్ ఉపాధ్యక్షులు అద్దంకిసత్యన్నారాయణ ప్రముఖన్యాయవాది సున్నంబ్రహ్మం గొల్లపల్లికామేశ్వరరావుశిద్ధాంతి విశ్వబ్రాహ్మణసంఘ జిల్లాకార్యదర్శి పొట్నూరిశివరావు సంఘకోశాధికారి గూడూరిబాలసుబ్రహ్మణ్యం సంఘనాయకులు బొద్దూరిసత్యన్నారాయణ లక్కోజురామచంద్రరావు తదితరులుపాలొన్నారు.కామరాజుగడ్డ వెంకటేశ్వర రావు రామకృష్ణదంపతులు బొద్దూరిహరిప్రసాదాచారి దంపతులు పూజాకార్యక్రమంలోపాల్గొన్నారు రౌంజవాయిద్య కళాకారుడు దాసోహంవెంకటేశ్వరరావు అమ్మవారిసంకీర్తనలను ఆలపించారు.

## ముత్యాలమ్మ వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వాసుబాబు




**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం రూరల్ మండలం పెద్దతాడేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ముత్యాలమ్మపురంలో వేంచేసియున్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారంనుంచిదసరామహోత్సవాలు ప్రారంభవయ్యాయి. ఉదయం 9 గంటలకు అమ్మవారి మృత్తిక విగ్రహ స్థాపన, 9 గంటల 45 నిమిషాలకు కలసస్థాపన, 9 గంటల 50 నిమిషాలకు అఖండ దీపారాధన కార్యక్రమాలు, కుంకుమార్చన దేవస్థానం చైర్మన్ మాకా బాలాజీ దంపతులు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుప్పాల వాసు బాబు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం సూరపు సుబ్బయ్య దంపతులచే చండి పారాయణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండల చైర్మన్ మాకా బాలాజీ, ధర్మకర్తల మండల సభ్యులు, ఉప్పాకపాడు, ముత్యాలంబపురం గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.